# ద్యావుడా దీన్ని తింటే ఆ దేవుడి దగ్గరికి ఫ్రీ టికెట్ దొరికినట్టే..



కొన్ని సంవత్సరాల నుంచి కల్తీ కల్తీ అనే వార్తలు ఎక్కువ వింటున్నాం. ఎలాంటి ఆహారం అయినా సరే కల్తీ చేస్తున్నారు కేటుగాళ్లు.. ఏ ఆహారాన్ని తినాలన్నా ఆలోచించాల్సిందే. లేదంటే ఆ తర్వాత వచ్చే ఆరోగ్య సమస్యలకు బలి అవ్వాల్సిందే. పప్పులు, ఉప్పు, పాలు, నూనె, స్వీట్లు వంటి వంటల్లో ఉపయోగించే చాలా పదార్థాలు కూడా కల్తీ అవుతున్నాయి. వెల్లుల్లికి సైతం నకిలీ మకిలీ అంటేసుకుంది. ప్రస్తుతం మార్కెట్లో విషపూరిత వెల్లుల్లి అమ్మకాలు స్వేచ్ఛగా రాజ్యమేలుతున్నాయి. ఈ వార్తలు ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. నివేదికల ప్రకారం 2014లో నిషేధించిన చైనా వెల్లుల్లిని ప్రస్తుతం మన దేశంలో అక్రమంగా అమ్ముతున్నారట. ఈ వార్తలు విన్న ప్రజలు కంగుతింటున్నారు. అయితే ఈ నిషేధించిన వెల్లుల్లిలో పెద్దమొత్తంలో క్రిమి సంహారక పదార్థాలు ఉన్నాయట. ఈ విషయాన్ని అధ్యయనం చేసిన నిపుణులే చెబుతున్నారు. వెల్లుల్లిని ఆయుర్వేదంలో దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. జలుబు నుంచి రక్తపోటు వరకు అన్నింటికీ అద్భుతంగా పనిచేస్తుంది. వెల్లుల్లిలో విటమిన్ సి, విటమిన్ బి6, మాంగనీస్, సెలీనియం ఉంటాయి. అయితే ఇప్పుడు మార్కెట్‌లోకి అక్రమంగా ప్రవేశించిన చైనీస్ వెల్లుల్లిలో విషపూరితమైన కెమికల్స్ ఉన్నాయనే నిపుణుల హెచ్చరికతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ వెల్లుల్లికి ఫంగస్ పట్టకుండా ఉండేందుకు చైనా మిథైల్ బ్రోమైడ్ మిక్స్ అయిన ఒక ఫంగిసైడ్‌ను వినియోగించిందని జాదవ్ పూర్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఒకరు తెలిపారు. అంతేకాకుండా క్లోరిన్ కూడా వినియోగించారని తేలింది. దీనివల్ల వెల్లుల్లిలో ఉండే క్రిములు నాశనమవుతాయి. వెల్లుల్లి కూడా తెల్లగా తాజాగా కన్పిస్తుందని చెబుతున్నారు. చైనా ప్రొడక్ట్స్ మాత్రమే కాదు చైనా నుంచి వచ్చే ఎలాంటి పదార్థం అయినా సరే హాని తలపెట్టేలా ఉందని కొందరి ఆవేదన. అయిత ఈ చైనీస్ వెల్లుల్లిలో కలిపే మిథైల్ బ్రోమైడ్ చాలా హానికారకమట. ఇదొక విషపూరితమైన రంగులేని గ్యాస్. దీన్ని క్రిమి సంహారక పనులకు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది ఎక్కువ మోతాదులో వాడితే ఆరోగ్యానికి హానికరం అంటున్నారు నిపుణులు. మిథైల్ బ్రోమైడ్ కారణంగా ఊపిరితిత్తులు, కళ్లు, చర్మానికి హాని కలుగుతుంది. ఒక్కోసారి దీని వల్ల కోమాలోకి వెళ్లే అవకాశం కూడా ఉందట. అందుకే మార్కెట్‌లో లభించే వెల్లుల్లితో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. చైనా వెల్లుల్లి రెమ్మలు పరిమాణంలో పెద్దవిగా ఉంటాయి.. తొక్కలపై బ్లూ, పర్పుల్ కలర్ గీతలు కన్పిస్తాయని చెబుతున్నారు. ఇలాంటి వెల్లుల్లి కన్పిస్తే పొరపాటున కూడా తీసుకోవద్దని చెబుతున్నారు.


వెల్లుల్లి మార్కెట్లోనే అతిపెద్ద ఉత్పత్తిదారుగా చైనా ఉంది. చైనాలో పండించే వెల్లుల్లిని ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి పండిస్తారు. ఇందులో రసాయనాలు, పురుగుమందులు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఈ వ్యవసాయ పద్ధతులు చైనీస్ వెల్లుల్లి పట్ల ఆందోళనలను లేవనెత్తాయి. దీని వల్ల 2014లో భారతదేశం దాని దిగుమతిపై నిషేధించింది. అయినప్పటికీ, చైనీస్ వెల్లుల్లి చౌకగా లభిస్తుంది. ఇక ఈ చైనీస్ వెల్లుల్లి వ్యాపారులకు లాభదాయకంగా ఉందని..అక్రమ రవాణా కొనసాగుతోంది.

# ఈ పువ్వుతో ఆర్థిక సమస్యలు దూరం..



మందారంలో అనేక ఔషధ గుణాలు కలిగిన మొక్క. ఆయుర్వేదంలో మందార మొక్కకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఈ మొక్క పొదవు 3 నుంచి 8 అడుగులు, వెడల్పు 2 నుంచి 7 అడుగుల వరకు ఉంటుంది. మందార పువ్వులు చాలా అందంగా ఉండి, అలంకరణ కోసం ఉపయోగిస్తారు. ఈ మందార పువ్వు సంపదలు కురిపించే దేవత లక్ష్మీదేవికి అత్యంత ప్రియమైనదిగా పండితులు చెబుతున్నారు. ఈ పుష్పాన్ని పెట్టి లక్ష్మీ దేవిని పూజిస్తే సిరసంపదలు ఆ ఇంట్లో ఉండేలా దీవిస్తుందట. అంతే కాదు భక్తుల కోరికలు కూడా కచ్చితంగా నెరవేరతాయంటున్నారు పండితులు. వాస్తు శాస్త్రం ప్రకారం మందార మొక్కను ఇంట్లో నాటడం వల్ల ఎంతో మేలు జరుగుతుందంటున్నారు. ధార్మిక నిపుణుల అభిప్రాయం ప్రకారం మందార మొక్కను ఇంట్లో నాటడం వల్ల ఆర్థిక సమస్యలు తీరుతాయని చెబుతున్నారు. మందార మొక్కను ఇంటికి ఉత్తర దిశలో నాటడం శుభప్రదమని చెబుతున్నారు. మందారలో ఉండే ఔషధ గుణాలు.. మందార పువ్వు బరువును అదుపులో ఉంచుతుంది. అంతే కాదు మందార ఆకులను నమలడం వల్ల నోటిపూత నుండి తక్షణ ఉపశమనం లభిస్తుంది. అలాగే మందార ఆకులను తింటే కిడ్నీ సమస్యల నుంచి బయటపడవచ్చంటున్నారు ఆయుర్వేద నిపుణులు. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో మందార పువ్వులు చాలా సహాయపడతాయని చెబుతున్నారు. అలాగే మందారాన్ని తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని చెబుతున్నారు. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే ఇది యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. మందార జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్ధకం వంటి కడుపు సమస్యల నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయపడుతుందంటున్నారు. మొటిమలు, మచ్చలు వంటి చర్మ సమస్యలను తొలగించడానికి దీనిని ఉపయోగించవచ్చు. మందారను ఎలా ఉపయోగించాలి.. మందార పువ్వులతో తయారు చేసిన టీ తాగడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుందని అన్నారు. మందారం ఆకులు లేదా పువ్వులను పొడి రూపంలో ఉపయోగిస్తారు. మందార ఆకులను టీ, రసం లేదా ఆకుల రూపంలో తీసుకోవచ్చు. దాని టీ చేయడానికి, మందార ఆకుల పొడి, లేదా పువ్వులు తీసుకోండి. ఒక కప్పు నీటిని మరిగించి అందులో మందారం ఆకుల పొడి లేదా పువ్వుల పొడిని వేయాలి. 5-10 నిమిషాల తర్వాత ఫిల్టర్ చేసి తాగాలి. మందార టీని చేయడానికి తాజా మందార పువ్వులను నీటిలో ఉడకబెట్టండి. తర్వాత దీన్ని చల్లార్చి వడపోసి తేనె కలుపుకుని తాగాలి. మందారాన్ని పేస్ట్ రూపంలో కూడా ఉపయోగిస్తారు. తాజా మందార పువ్వులను గ్రైండ్ చేసి పేస్ట్ లా చేసి చర్మానికి రాసుకుంటే మొటిమలు, మచ్చల నుండి ఉపశమనం పొందవచ్చు.


# కళ్లకు కాటుక పెడుతున్నారా?



ఫేస్ లో అట్రాక్ట్ గా నిలిచే అవయవాలలో కళ్లు కూడా ప్రధానమైనవే. కొందరి కళ్లు చాలా మందిని అట్రాక్ట్ చేస్తాయి. ఇలాంటి కళ్లు ఉన్న వాళ్లు బలే అందంగా కనిపిస్తారు కదా. కానీ అందరికీ ఆ అదృష్టం ఉండదు కదా. అయితే కళ్లు అందంగా లేకపోయినా సరే అందంగా మార్చుకునే అవకాశం ఉంది కదా అనుకుంటున్నారా? యస్ ఉంది. ప్రస్తుతం ఇంట్రెస్ట్, టైమ్, కాస్త మనీ ఉంటే ప్రతి పార్ట్ ను అందంగా మార్చుకోవచ్చు. ఇక అందమైన కళ్లకు మరింత అందం జోడిస్తే ఫేస్ అట్రాక్షన్ గా ఉంటుంది కదా. మరి కళ్లను అందంగా మార్చడానికి మీరు కాజల్ ను వాడుతున్నారా? అయితే కండ్లకు కాజల్, ఐ లైనర్.. అప్లై చేస్తే కళ్ళు అందంగా కనిపిస్తాయి అని ఫిక్స్ అయిపోయారు. కానీ ఇలా ప్రతిసారి ఎక్కువ కాజల్ అప్లే చేయడం వల్ల సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ బారిన కూడా పడతారు మరి ఈ సమస్యలు ఎందుకు వస్తాయి. రాకుండా ఉండాలంటే ఏం చేయాలి అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ప్రజెంట్ మార్కెట్‌లో చాలా ఐలైనర్స్ అందుబాటులో ఉన్నాయి.. ఇవి ఎక్కువరోజులు ఉండటానికి కెమికల్స్ కలుపుతుంటారు. అంతేకాదు ఎక్కువ బ్లాక్ కలర్‌లో కనిపించేందుకు కూడా వీటిలో కెమికల్స్ కలుపుతున్నారట. వీటి వల్ల మీ కళ్ళకి నష్టం కలిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కళ్ళలోని వాటర్ లైన్‌కి కాజల్,ఐలైనర్ రాయడం చాలా మందికి అలవాటే. అయితే ఇలా చేసినప్పుడు అక్కడ ఉన్న సూక్ష్మ రంధ్రాలు మూసుకుపోతాయి. దీంతో అక్కడ స్రవించే కొన్ని యాసిడ్స్ బయటకు రావు. అప్పుడు ఆ యాసిడ్స్ అక్కడే చిక్కుకుపోతాయి.

యాసిడ్స్ బయటకు రాకుండా రెగ్యులర్‌గా అలానే కొనసాగితే కణితులు ఏర్పడే అవకాశం ఉంటుంది. రోజూ కళ్ళపై ఐ లైనర్ వాడేవారు దీనిని పెద్దగా పట్టించుకోకపోతే కార్నియల్ అల్సర్స్ కూడా వస్తాయి అంటున్నారు నిపుణులు. దీనివల్ల దృష్టి సమస్యలు, క్యాన్సర్స్ వచ్చే అవకాశం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకే మార్కెట్లో దొరికే కాజల్, ఐలైనర్ పెన్సిల్స్‌ని కళ్ళకి వాడే ముందు చేతులపై ప్యాచ్ టెస్ట్ చేసుకోండి. ఏదైనా సమస్య ఉంటే వాటి జోలికి వెళ్లకపోవడమే బెటర్. రోజూ కాజల్ వాడేవారు కళ్లను దుమ్ము లేకుండా క్లీన్ చేసుకోండి. అలాగే కెమికల్ మేకప్ ప్రోడక్ట్స్ కు వీలైనంత దూరంగా ఉండటమే మంచిది. ఇంట్లో తయారు చేసిన కాజల్ వాడటం మరీ మంచిది. ఇక లైనర్ కాజల్ ను పెట్టుకుంటే రోజూ రాత్రి పడుకునేటప్పుడు క్లీన్ చేసుకోవడం కచ్చితంగా అలవాటు చేసుకోండి. అలాగే ఉంచుకొని నిద్రపోవద్దు. లేదంటే సమస్యలు వచ్చే ఆస్కారం ఎక్కువ. వేరేవారు వాడిన ప్రొడక్ట్స్ అసలు వాడకండి. కళ్ళని నీటితో మాత్రమే కడుక్కోవాలి. కళ్ళు వాపు, చిరాకు, ఎర్రబడడం వంటి సమస్యలు వస్తుంటే మాత్రం వెంటనే డాక్టర్‌ని కలవడం మంచిది.

# జాగ్రత్త.. ఆ కేసులు పెరుగుతున్నాయి



గతంతో పోలిస్తే ఆహార అలవాట్లు, జీవనశైలి పూర్తిగా మారిపోయింది. ఆహార పద్ధతులు సరిగ్గా లేనందు వల్ల చాలా సమస్యలు కూడా వస్తున్నాయి. ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ప్రస్తుత యుగంలో ఊబకాయం, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులు దారుణంగా పెరుగుతున్నాయి. వీటితో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ తీవ్రమైన అనారోగ్య సమస్యలు పెరుగుతుండటంతో.. సమతుల్య ఆహారం, శారీరక శ్రమను ప్రోత్సహించాలని.. దీనికి సంబంధించిన విధానాలను త్వరగా రూపొందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ అన్ని దేశాలను కోరింది. ఇందులో భాగంగా.. ఔనూ ఆగ్నేయాసియా ప్రాంతీయ డైరెక్టర్ సైమా వాజెద్ పలు ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. ఈ అనారోగ్య సమస్యలను హైలైట్ చేస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఏంటో తెలుసుకుందాం. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు పలు సూచనలు చేశారు సైమా వాజెద్. మధుమేహం, గుండె జబ్బుల కేసులు వేగంగా పెరుగుతున్నాయని.. తక్షణ చర్యలు తీసుకోవడం అవసరం అని తెలిపారు. అత్యంత ప్రాణాంతక వ్యాధులుగా మధుమేహం, గుండె జబ్బులు మారుతున్నాయని.. ఇవి భయంకర వ్యాధులుగా మారకముందే.. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకొల్పేందుకు చర్యలను ప్రారంభించాలని డబ్ల్యూహెచ్ఓ దేశాలను కోరింది. దీంతోపాటు పలు సూచనలు కూడా చేసింది. నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులు: గుండె జబ్బులు , మధుమేహం, క్యాన్సర్ వంటి నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల ప్రభాం కూడా రోజు రోజుకు పెరుగుతోందన్నారు. ఈ వ్యాధులు ఇప్పుడు మూడింట రెండు వంతుల మరణాలకు కారణం అవుతున్నాయన్నారు. గణాంకాల ప్రకారం, 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న సుమారు 50 లక్షల మంది పిల్లలు ఊబకాయంతో బాధపడుతున్నారని వాపోయారు. అయితే 5 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 3 లక్షల 73 వేల మంది పిల్లలు ఇదే సమస్య భారిన పడుతున్నారని పేర్కొన్నారు వాజెద్.

జీవనశైలిలో మార్పులు అవసరం: ప్రస్తుతం, అనేక ప్రాంతాలు వేగవంతమైన జనాభా మార్పు, పట్టణీకరణ, ఆర్థిక వృద్ధి, అసమతుల్య ఆహారంతో ఇబ్బంది పడుతుంది. ఇది ప్రజల జీవనశైలిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది అన్నారు ఆయన. కౌమారదశలో ఉన్నవారిలో 74%, యువతలో 50% శారీరకంగా చురుకుగా ఉండటం లేదు. ఈ పెంపుదల ఇలాగే కొనసాగితే 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం కష్టం అని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యకరమైన ఆహారాలపై నిషేధం: ఇప్పటికే చాలా దేశాలు ఫుడ్ లేబులింగ్ నిబంధనలను అమలు చేశాయన్నారు. ట్రాన్స్ ఫ్యాట్‌లను నిషేధించాయని.. స్వీట్ డ్రింక్స్‌పై పన్నులు పెంచేందుకు చర్యలు తీసుకున్నాయని కూడా ఆయన తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకొల్పేందుకు చాలా చర్యలు అవసరం అన్నారు. మన ఆహారం, శారీరక కార్యకలాపాలను పునర్నిర్వచించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు సైమా వాజెద్.. తద్వారా మనకు మాత్రమే కాకుండా రాబోయే తరాలకు కూడా ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించవచ్చన్నారు.

